కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అభినందనలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అభినందనలు తెలుపుతున్న దయార్‌గూడ అంబేద్కర్ సంఘం నేతలు బొట్టు విష్ణు తదితరులు

ఎమ్మెల్యే కృష్ణారావుకు అభినందనలు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అభినందనలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు రవిసింగ్

ఎమ్మెల్యే విజయానికి దోహదపడిన వారికి కృతజ్ఞతలు

● నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సతీశ్ అరోరా

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 5 : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావుకు భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం కోసం పనిచేసిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కో-ఆర్డినేటర్ సతీశ్ అరోరా కృతజ్ఞతలు.. ప్రజాసేవయే పరమావధిగా భావించి గత 35 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తున్న మాధవరం కృష్ణారావుకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలిచి ఆదరించారన్నారు. కాలనీలు, బస్తీలలో నివసిస్తున్న ఓటర్లందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

10న రాష్ట్రస్థాయి యోగా, సూర్యనమస్కారాల పోటీ

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 5 : కేపీహెచ్‌బీ కాలనీలోని విశ్వమానవత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10న రాష్ట్రస్థాయి యోగా, సూర్యనమస్కారాల పోటీ నిర్వహించడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు యోగా, సూర్యనమస్కారాలపై పోటీ ఉంటుందని తెలిపారు. సూర్యనమస్కారాలు, యోగాభ్యాసనం, ధ్యానం, వ్యక్తిత్వ వికాసంపై పలువురు ప్రముఖులతో ప్రసంగాలు ఉంటాయన్నారు. మానవత విలువలను కాపాడేందుకు, మంచి సమాజాన్ని నిర్మించేందుకు సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9966673111 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ముసురుతో జనాల ఇక్కట్లు

ముసురు వానతో గొడుగుతో రోడ్లపై తిరుగుతున్న ప్రజలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 5 : కూకట్‌పల్లిలో మించౌన్ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచే ఎడతెరిపి లేకుండా ముసురు కురియడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు.. ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. చల్లని వాతావరణంతో ప్రజలు ఇంటినుంచి బయటికి వెళ్లేందుకు ఇష్టపడలేదు. ముసురు ప్రభావంతో రోడ్లపై జనాలు అంతంతమాత్రంగానే కనిపించగా.. ఆయా వ్యాపార సముదాయాలకు జనాలు రాక బోసిపోయాయి. ఈ ప్రభావం మరో రెండ్రోజులు ఉంటుందని తెలియడంతో కొందరు చల్లటి వాతావరణాన్ని ఎంజాయ్ చేసేందుకు ఆసక్తి చూపిస్తుండగా.. కూలీనాలీ చేసుకునే పేదలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు తదితరులు

దుండిగల్,డిసెంబర్5: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు మంగళవారం గాజులరామారం సర్కిల్‌కు చెందిన కార్పొరేటర్లు, నేతలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సూరారం, జగద్గిరిగుట్ట డివిజన్‌ల కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, నేతలు గాజులరామారం, చింతల్ డివిజన్‌ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్‌రాంరెడ్డి, మహ్మద్ రఫీ, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేశ్ పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో జేఎన్‌టీయూహెచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 5 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ గ్లోబల్ అల్యూమినీ సదస్సు (పూర్వ విద్యార్థుల సమ్మేళనం) వైభవంగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు వర్సిటీలో పూర్వ విద్యార్థులైన పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం (గ్లోబల్ అల్యూమినీ) సదస్సు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులంతా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. జేఎన్‌టీయూహెచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థుల్లో చాలామంది సమాజంలో ఆయా రంగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని వారు అనేక మందికి ఉపాధిని కల్పిస్తూ సమాజంలో గొప్పగా జీవిస్తున్నట్లు తెలిపారు.

వర్సిటీలో జరిగిన సమావేశంలో వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, పూర్వ విద్యార్థులు

వర్సిటీలో పూర్వ విద్యార్థుల కోసం వర్సిటీ అల్యూమినీని (పూర్వ విద్యార్థులు) ఏర్పాటు చేసిన డైరెక్టరేట్‌ను నియమించినట్లు తెలిపారు. డిసెంబర్ 22, 23 తేదీలలో వర్సిటీలో నిర్వహించనున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో దేశ, విదేశాలలో నివసిస్తున్న వర్సిటీ పూర్వ విద్యార్థులంతా హాజరు కావాలని కోరారు. ఇప్పటికే 1600 మంది విద్యార్థులు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే ప్రగతి రిసార్ట్స్ అధినేత వర్సిటీ కళాశాలలోని మెకానిక్ విభాగంలో ఈ క్లాస్ రూమ్ ఏర్పాట్లు చేసేందుకు రూ.10 లక్షలు విరాళం అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, రెక్టార్ గోవర్ధన్, అల్యూమినీ డైరెక్టర్ సురేశ్‌కుమార్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రెడ్డి, వీఆర్‌వో ప్రసన్న, పూర్వ విద్యార్థులు మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, ఐఎఫ్ఎస్ సుధాకర్, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, బాలకోటేశ్వర్‌రావు, తులసీరాం దాస్, ఈశ్వర్‌ప్రసాద్, సింధూ, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అభినందనల వెల్లువ

కుత్బుల్లాపూర్,డిసెంబర్5: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

● ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్‌రాజు తదితరులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు శాలువతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్‌యాదవ్, రజితరవికాంత్, ఆవుల పావనిజగన్‌యాదవ్, బొర్రా దేవిచందు, సుజాత, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతిలు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, లక్ష్మణ్, రమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

● మాజీ కౌన్సిలర్ రంగారావు, మోడీ అపార్ట్‌మెంట్ అధ్యక్షులు ఎస్ఆర్.మహేశ్, మహాలక్ష్మి సమాఖ్య ఆర్‌పీ కె.శ్రీదేవి, అధ్యక్షురాలు శోభ, కార్యదర్శి నాగలక్ష్మి, కోశాధికారి సీతమహాలక్ష్మి, ఎస్ఆర్.నాయక్‌నగర్ మాజీ జనరల్ సెక్రటరీ శ్యాం, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సన్మానించి విజయచిహ్నాన్ని చూపిస్తున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి తదితరులు

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కౌన్సిలర్ రంగారావు తదితరులు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికార బృందం

వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాలకు క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్

దుండిగల్, డిసెంబర్ 5: నగర శివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లోని విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్ వీజేఐఈటీ)కళాశాల మరోసారి ప్రతిష్టాత్మక క్యూఎస్, ఐ-గేజ్ సంస్థ నుంచి డైమండ్ రేటింగ్ దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జాతీయస్థాయిలో జరిగిన క్యూఎస్, ఐ-గేజ్ ఇండియా అకాడమిక్ ఫోరంలో సంస్థ సీఈవో డా.అశ్విన్ ఫేర్నాండెజ్, సీవోవో రవీన్ నాయర్‌లు విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జాస్తీ శేషగిరిరావు, పీఏఏసీ విభాగం పర్యవేక్షకులు డా.డీ.రవికుమార్, క్యూఎస్ రేటింగ్ డా.ఎల్‌వీ.రజనీకుమార్ లకు దృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు ఆచార్య డా.నీడీ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి 2019-22 సంవత్సరానికి గాను 'డైమండ్ రేటింగ్'పొందిన ప్రైవేట్ కళాశాలగా తమకు గుర్తింపు దక్కడం గర్వంగా ఉందన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

దుండిగల్,డిసెంబర్5: ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మంగళవారం శంభీపూర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్నసమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేశ్‌రెడ్డి, రవికిరణ్, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్, నేతలు ఆవుల జగన్‌యాదవ్ పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: R.R.DISTRICT: AT::L.B.NAGAR

O.S No. 898 OF 2022

Between:
Chipiri Nandu ... Plaintiff
And
Chipiri Sathaih and others ...Defendants

To,
1. Chipiri Sathaiah, S/o. Kishtaiah, Aged about 53 years, Occ: Agriculture, R/o. 12-13-12, Janatha Nagar, Moosapet, Balanagar Mandal, M.M.District. (Defendant No.1)
2. Chipiri @ Perugu Kiran Kumar, S/o. Ramulu, Aged about 24 years, Occ: Business, R/o: 12-13-12, Janatha Nagar, Moosapet,Balanagar Mandal, M.M. District. (Defendant No.2).
3. Chipiri Shivakumar, S/o. Sathaiah, Aged about 44 years, Occ: Business, R/o: 12-13-12, Janatha Nagar, Moosapet, Balanagar Mandal, M.M.District. (Defendant No.5)

...Defendants No.1, 2 & 5

Please take notice that, plaintiff filed a suit for Specific Performance of Agreement of sale dated 10-12-2008 against the Defendants, directing them to register the suit schedule property i.,e Agricultural land in Sy.No.146 Part to an extent of Ac.4.22 gts, situated at Yenkepally Village, Moinabad Mandal, Ranga Reddy District, which is bounded by North: Land of Gongalla Madhava Reddy and Road, South: Land of Mangali Narayana, East: Land of Pandi Chandraiah, West: land of Kummari Mallaiah, and you are the Defendants No.1, 2 & 5 are required to appearance personally or through Advocate on 21-12-2023 at 10:30 A.M. in the above O.S No.898/2022 before the Hon'ble IX Additional District Judge, R.R.District at L.B.Nagar. Failing which the matter will be decided on merits.

//By order of the court//

Sd/- **P. NARASIMHA REDDY,** Advocate
O/o. Plot No.25, Road No.10,
New Nagole Colony, Nagole,
Hyderabad. **Cell No.7995547557**